# ఫిడేలు పాట

శ్రీమతి ఆదుర్తి భాస్కరమ్మ గారు

అది వసంతకాలం. సాయంకాలం 6 గంటలవుతుంది. సముద్రగాలి చల్లగావీస్తోంది. సమీపమందలి మామిడిచెట్టు మీదనుండి కోయిల పంచమస్వరంతో గానంచేస్తోంది. రమామణి మేడమీద కూర్చుని ఫిడేలు వాయిస్తూ హాయిగా పాడుతోంది. నారాయణరావు, కొంతమంది స్నేహితులు కలసి షికారు వెడుతున్నారు. ఆ చల్లని గాలిలో దూరాన్నుంచే పాట యెంతో హాయిగా వినపడుతోంది. ఆ మేడ దగ్గరకు వచ్చారు. ఫిడేలు వాయించేనేర్పు, అంతకన్న మధురంగా ఉన్న ఆమెపాట ఆ యువకుల్ని ముగ్ధుల్ని చేశాయి. కొంతసేపక్కడఆగి పాట వింటేనేగాని అక్కడినుండి కదలలేక పోయారు. వారు వెడుతోన్నా పాట ఇంకా వినివిస్తూనే ఉంది. వారు సముద్రపుటొడ్డున కూర్చుండి యేవోమాట్లాడుకొంటున్నారు. నారాయణ రావు మనస్సు పరాధీనమై పోయింది. స్నేహితులు చెప్పేమాటలు సరిగా వినడం లేదు. తాను సరిగా మాట్లాడడంలేదు. పరధ్యాన్నముగా ఉన్నాడు. వంట్లో బాగులేదా అని అడిగారు స్నేహితులు. ఆ పాడే అమ్మాయి యెవరని అడిగాడు నారాయణరావు.

"ఓహో! ఇదా సంగతి. ఇంకా వంట్లో బాగులేదు కాబోలు అలాయున్నావనుకొన్నాము. పాట వింటేనే ఇంత పరవశుడవయావే ఆ అమ్మాయిని చూస్తే యింక మతే యుండదేమో"నని యెగతాళి చేశారు స్నేహితులు.

"ఆ అమ్మాయి యెవరో మీకు తెలుసునా? ఆమె యొక్క భర్త యెంత అదృష్టవంతుడో అస్తమానూ దగ్గర కూర్చుని హాయిగా ఇంత మాధుర్యమైన యామె పాటను వింటూ ఉండడానికి."

"నీకంత యీర్ష్య అక్కరలేదు. కావలస్తే నీవేఆమెకు భర్తవు కావచ్చును. ఆమెకింకా పెండ్లి కాలేదు." అన్నాడు స్నేహితుడు.

నారాయణరావు బి. ఏ. ప్యాసయాడు. చాలా ధనవంతులగుటచేత ఉద్యోగము కొఱకింకా ప్రయత్నం చేయడం లేదు. వేలకొలది ధనము కట్నాలిచ్చి పిల్లనిస్తామని వస్తోన్నారు పెళ్లివారు. అతను నేనిప్పుడప్పుడే పెండ్లిచేసుకోనంటున్నాడు. ఇంట్లో ఎవరితోనూ సిట్టే మాట్లాడడు. భోజనం తగ్గిపోతోంది. పరధ్యాన్న మెక్కువవుతోంది. ఈ లక్షణములన్నీ కనిపెట్టారు ఇంట్లోనివారు. సంగతేమిటో అడిగి తెలిసికొన్నది తల్లి.

"అబ్బాయి! ఆ అమ్మాయి మనవాళ్ల అమ్మాయే. కాని మన కులానికీ, సాంప్రదాయానికీ విరుద్ధంగా ఆ అమ్మాయికి భోగంవాళ్లలాగ సంగీతం చెప్పించారు. తండ్రి దివాలా తీశాడు. వాళ్లకిప్పుడు డబ్బేమీలేదు. ఒక దమ్మిడీకట్నమీయ లేరు. నీకెంతెంతో కట్నాలిచ్చి పిల్లనిస్తామని ఎంతమందో పెళ్లివారొస్తూ ఉంటే ఆ అమ్మాయిని చేసికొంటా నంటావేమిటి? వాళ్లు మననువచ్చి అడగనైనా అడగరు. మనం చేసికోమని తెలుసువాళ్లకు. మనంవెళ్లి మీ అమ్మాయిని మా అబ్బాయి కిస్తారా అని అడగనా ఎక్కడా పిల్లలు దొరకనట్లు?" అని మందలించింది తల్లి.

నారాయణరావు తలిదండ్రుల కొక్కడే పుత్రుడు. వారి నేలాగైనా వప్పించి ఆ అమ్మాయిని చేసికోవాలని చాలా ప్రయత్నించాడు కాని లాభం లేక పోయింది. తమ యేక పుత్రునకు కట్నం లేకుండా ఆ బీదపిల్లను చేసికొనుటా? పైగా కులానికీ, సాంప్రదాయానికీ విరుద్ధంగా భోగంవాళ్ల వలె సంగీతం నేర్చిన పిల్లాయె అని వారిపట్టు.

వచ్చే పెళ్లివారిలో చాలా యెక్కువ కట్నమిస్తామని వచ్చిన వారిసంబంధం నిశ్చయం చేశారు. పిల్లయేమీ బాగుండదు. చదువు, సంగీతము మొదలైన వేమీరావు. ఆడపిల్ల అంతే. కట్నం వస్తోందిగా దిట్టంగా, పిల్ల యేలాగుంటేనేమి? లగ్నం నిశ్చయమైంది. ఎల్లుండి పెండ్లి. నారాయణ రావు నిద్రనుండి యింకా లేవలేదు. పెండ్లికొడుకుని చేయాలని హడావుడి పడుతున్నారు. వాకిట్లో బాండువాయిద్యం వాగుతోంది. తల్లి వచ్చి కొడుకును లేపింది మాటలేదు. ఏదో

మగతగా నున్నాడు. చూపు ఏమీ సరిగాలేదు. ఆమె చాలా భయపడింది. తండ్రిని పిలిచింది. తండ్రివచ్చాడు. ఏమీతోచ లేదు. డాక్టరును పిలిచారు. డాక్టరు వాంతులకు మందిచ్చాడు. త్రాగిన నూనె, నల్లమందు అంతా పడిపోయింది.

నారా :—అమ్మా ! ఎందుకు నేను బ్రతకడం మీ మాట వినకపోయాక ? ఎందుకు నాకీ వైద్యం చేయించి బ్రతికించారు ?

తల్లి :—నాయనా, బుద్ధివచ్చింది. మా మూర్ఖతకు అరిపోని పశ్చాత్తాపం కలిగింది. నీవు ఒక్కడవు మాకు. నీవు లేకపోతే మాకిక ప్రపంచమేలేదు. నీకిష్టమైన పిల్లనే చేస్తాం.

నారాయణరావుకు శరీరం బాగా స్వస్థపడి ఆరోగ్యవంతుడయాక రమామణి నిచ్చి పెండ్లిచేశారు. బంగారపు బొమ్మ. తండ్రి కొక్కర్తే బాలిక యగుటచేత డబున్న దినములలో ఉపాధ్యాయులను పెట్టి చదువు, సంగీతము బాగా చెప్పించారు. పెండ్లయింది. ఇరువురూ రెండేడ్లు భూలోక స్వర్గ మనుభవించారు. వారి దాంపత్య సౌఖ్యమును చూడలేక పోయాడు. భగవంతుడు. నారాయణరావుకు హఠాత్తుగా జ్వరంవచ్చి చనిపోయాడు. తన ఫిడేలు పాటవిని పెండ్లిచేసుకొన్నాడు నారాయణరావు. ఉన్న రెండేండ్లు అస్తమానం తనను పాడమని విని ఆనందిస్తో ఉండేవాడు. తనను తన పాటను అమితంగా ప్రేమించే నాధుడు పోయాక తన కింక పాటేమిటనుకొంది రమ. ఫిడేలు మూల వేసింది. తానొక విరాగిని అయిపోయింది.


బిడ్డల లివరు అండు స్ప్లీను వ్యాధులకు

పాత్రుడుగారి **బాలసంజీవిని**

"డాక్టరు పిల్లా పాపయ్యపాత్రుడుగారి "బాలసంజీవిని" నిజముగ అమోఘమైనది. బిడ్డలకు సంభవించు లివరు అండు స్ప్లీను వ్యాధులలో ప్రథమ దశయందుగాని, కాంప్లికేటెడ్ స్థితియందుగాని తప్పకుండ గుణమిచ్చును. నా వైద్యవృత్తియందును నా స్నేహితులలోను, బంధుకోటిలోను అనేకులు ఉపయోగించుటవల్లను "బాలసంజీవిని" యొక్క గుణాతిశయములు పరీక్షించుట కవకాశమేర్పడినది. బజారులోగల యితర లివరు ఔషధములుగూడ యిదివరలో వాడి చూచితినిగాని "బాలసంజీవిని" వాడిన పిమ్మట పైవాటినెల్ల విసర్జించి దీనినే హెచ్చుగ వాడుచున్నాను. అమోఘముగ నిట్టి మహదౌషధమును ప్రజోపయోగమునకు వినియోగించుచున్నందుకు పిల్లావారి వంశము స్తుతిపాత్రమైనది.

డాక్టర్ ఎన్. రామనాధన్‌గారు, L. M. P.; కావేరిపాకం.

వివరములకు :

డాక్టరు పిల్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు,

నెం. 11, దక్షిణమాడావీధి, మైలాపూరు, మద్రాసు 4.

| కుంభకోణం బ్రాంచి : | తిరుచినాపల్లి బ్రాంచి : |
|---|---|
| నెం 7, సారంగపాణి కోవిల్, | నెం 15, పుగళై పిళ్లై వీధి, |
| తూర్పువీధి. | తెప్పకొలం. |

అన్ని మందుల షాపులలోను దొరకును.